ఈవారం శృంగారకథ

# స్వప్నసుందరి

మల్లం శ్రీహరి

'ఓ... ప్రియా... ప్రియా' పాటను మధురంగా పాడుకుంటూ గదిలోకి అడుగుపెట్టాను.

అది రెండుతనువులు ఏకమయ్యేగది
ఇద్దరి బ్రహ్మచర్యానికి తిలోదకాలు ఇచ్చేగది
అది శోభనం గది....

భార్యభర్తలు జీవితాంతం గుర్తుంచుకునే తీయని రేయది. ఓ అందమైన అనుభవాన్నిచ్చే అపూర్వమైన రేయది.

అది తొలిరేయి....

మల్లెపూల పరిమళం గదంతా గుబాళిస్తుంటే మత్తెక్కించేదిగా ఉన్న అగరువత్తుల సుగంధాన్ని ఆస్వాదిస్తుంటే పాలగ్లాసుతో గది లోకి అడుగు పెట్టింది సాహితి.

'ఆహా! ఏమి సౌందర్యం? అప్సరసలాఉన్న ఆమెను నడుంచుట్టూ చేతులు వేసి తన బాహువుల్లో బంధించాను. ముద్దులతో ముంచెత్తాను. ఆమె కూడ తమకంతో ఊగిపోతు నాతో సహకరిస్తుంది. నా ముఖాన్ని ఆమె ఎదయెత్తులకేసి అదుముకుంటున్నది. ఇద్దరిలో కోరికలు విజృంభించాయి. నాచేతులు ఆమె అణువణువును స్పృశిస్తుంటే'....

దబ్‌మన్న చప్పుడుతోపాటు తల నేలకు తగిలి బొప్పికట్టడంతో చటుక్కున కళ్ళు తెరిచాను.

మంచంపై ఉండవలసిన నేను కిందపడి ఉండడంతో 'కలగన్నానన్న విషయం' అర్థమయ్యేసరికి నాలో నేనే నవ్వుకున్నాను. కలే నిజమైతే ఎంతబాగుండునో అనుకున్నాను.

★ ★ ★ ★ ★ ★

రోజు ఆఫీసుకు వెళ్తున్నాను — వస్తున్నాను. ఇప్పుడు నేను ప్రేమలో పడ్డాను. గుండె లబ్—డబ్‌కి బదులు 'లవ్—లవ్' అని కొట్టుకుంటుంది. సాహితి నా ''స్వప్నసుందరి''. మనసులో సాహితి. ఊహల్లో సాహితి. ప్రతిరోజు ఆమెతో కొండలలోను, కోనలలోను, సుందరవనాలలోను విహరిస్తున్నట్టు, తన కౌగిలిలోనికి తీసుకొని పరవశింపచేసినట్లు మధురస్వప్నాలెన్నో కంటు న్నాను.

చెట్లకు నీళ్ళు పోస్తున్న సాహితిని చూడగానే నా మతి చలించిపోయింది. 'బ్లూకలర్ లంగావోణి, పింక్‌కలర్ బ్లౌజ్‌లో ఆమె మరింత అందంగా కనిపిస్తుంటే ఒక్కసారి చూస్తేచాలు ముద్దు పెట్టుకోవాలనిపించే ఎర్రటి పెదాలు తెల్లటి పలువరస, కాటుక దిద్దిన సోగకళ్ళు, సంపెంగ నాసిక, గులాబిరంగుదేహం, మత్తెక్కించే వక్షజ శిఖరాలు' మనసులో తుఫాన్ని సృష్టించాయి.

అయిదడుగుల ఎత్తు, ఎత్తుకు తగ్గ పర్సనాలిటి రింగులు తిరిగిన జుట్టు ఎప్పుడూ నీట్‌గా, అందంగా ఉండే నేను గవర్నమెంట్ ఆఫీసులో జాబ్ చేస్తున్న ఇంతవరకు నా బ్రహ్మచర్యాన్ని పవిత్రంగా కాపాడుకుంటు వచ్చాను. కాని ఇంటి ఓనర్ కూతురు సాహితిని చూడగానే మనసు అదుపుతప్పుతుంది. వయసు పోరుపెడుతుంది. ఎలాగైనా తన ప్రేమ విషయం ఆమెకు చెప్పాలనుకున్నాడు. కాని ధైర్యం చాలడంలేదు. సాహితి తనతో కుళాసాగా మాట్లాడడం అప్పుడప్పుడు తనన్నమాటలకు సిగ్గుపడడం ఆమె కూడా తనను ప్రేమిస్తుందా అనే సంశయంలో పడ్డాను.

అందుకే ఒకరోజు ధైర్యంచేసి తన ప్రేమ విషయం ఆమెకు చెప్పేశాను.

'మా నాన్నని ఒప్పిస్తే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు' అంది సిగ్గుగా.

'ఆమాత్రం అదృష్టంచాలు' అనుకొని కోదండ రామయ్యగారితో మాట్లాడాలని నిశ్చయించుకు న్నాను. వరండాలో కూర్చోని పేపర్ తిరిగేస్తున్న కోదండరామయ్యగారి వద్దకు వెళ్ళాను.

''రావయ్యా శేఖర్! ఏమిటి అలా దిగులుగా ఉన్నావ్?''

''మీతో ఒక విషయం చెప్పాలండి''

''విషయమా! ఏమిటయ్యా అది?''

''నేను... నేను'' నసుగుతుంటే

''మొహమాటపడకు బాబు. నావల్ల ఏమైన సహాయం కావాలా''

''మీ అమ్మాయిని పెళ్ళిచేసుకోవాలనుకుంటు న్నాను'' నా అభిప్రాయాన్ని తడబడుతూ చెప్పాను. అతని ముఖంలో రంగులు మారాయి. కోపంగా నావైపు చూస్తూ

''శేఖర్! ఏం మాట్లాడుతున్నావో తెల్సే మాట్లాడుతున్నావా? ఏదో యాక్సిడెంట్ నుంచి కాపాడావని రూం అద్దెకిస్తే నువ్వు చేసేపని ఇదా?''

''నన్ను అపార్థం చేసుకోకండి. మీ అమ్మాయిని నేను మనసారా ప్రేమించాను మీరు ఒప్పుకుంటే....''

''సారి శేఖర్! ఈ విషయంలో నీకెలాంటి సహాయం చేయలేను. మా అమ్మాయికి వేరే సంబంధం ఎప్పుడో ఖాయం చేశాను'' కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశాడు.

''ఆ విషయం మీ అమ్మాయికి చెప్పారా?''

''చెప్పను, చెప్పను ఎందుకంటే నా చిట్టితల్లి నామాట ఎప్పుడు కాదనదు'' అన్నాడు గర్వంగా.

★ ★ ★ ★ ★ ★

రూం ఖాళీచేసినా మనసు మనసులోలేదు. అన్నం సహించడంలేదు. బ్రతుకంత అయోమయం గా వుంది.

'పుత్రరత్నానికి మీనాన్న దీవించి వ్రాయునది. ఇక్కడ మేమంతా క్షేమంగానే వస్తున్నాం. నువ్వు



కూడ క్షేమంగానే చస్తుంటావని ఆశించి చస్తున్నాను. ముఖ్యంగా నేను ఏడ్చిచచ్చేదేమిటంటే ఊళ్ళో వాళ్ళంతా మీవాడికి ఇంకెప్పుడు పెళ్ళిచేసి చస్తావ్ అని నామీద పడి చస్తున్నారు. ఈసారి నువ్వేం చెప్పిన విని చచ్చేదిలేదు. మాంచి సంబంధం ఖాయం చేసి చచ్చాను. ఎప్పుడో వాళ్ళు నిన్ను చూసి చచ్చారంట. వాళ్ళకు నువ్వు నచ్చిచచ్చావంటా. అందుకే వచ్చే శుక్రవారం తాంబులాలు పుచ్చుకొని చస్తున్నాము. వెంటనే రెండురోజులు లీవ్‌పెట్టి ఇంటికి వచ్చిచావు. ఈసారి కాదని చచ్చావో మా యిద్దరి శవాలు చూసి చస్తావ్' తండ్రి వ్రాసిన చచ్చు ఉత్తరాన్ని చదివి నిజంగానె చావాలనుకున్నాను. కాని నచ్చిన అమ్మాయి, మనసిచ్చిన అమ్మాయే కానప్పుడు ఎవ్వరైన ఒక్కటే... కనీసం తల్లితండ్రులనైనా సంతోషపర్చాలనే ఉద్దేశంతో మీకు వచ్చిన అమ్మాయితో పెళ్ళి ఖాయం చేయండి పెళ్ళి రేపనగా వస్తాను అంటు ఉత్తరం వ్రాశాను.

★ ★ ★ ★ ★ ★

పచ్చని పెళ్ళిపందిరి ఎడారిలా ఉంది....

కళ్ళలో వెలుగులేదు....

ఎంతో ఆనందంగా జరగవలసిన తనపెళ్ళి ఎందుకిలా జరుగుతుంది. ప్రేమించినందుకా...?

మనసు మూగగా రోదిస్తుంటే పురోహితుని పిలుపుతో అప్రయత్నంగా కన్నీటిపొరల్లోంచి పెళ్ళికూతుర్ని చూశాను. తన వెలుగులేఖ జీవనరేఖగా కనిపించటంతో ఆశ్చర్యం, ఆనందంతో ఉబ్బితబ్బిబైపోయాను.

★ ★ ★ ★ ★ ★

'ఓ నేస్తం....

ఎందుకు నన్నిలా మోసం చేశావ్.

ఎందుకు నా జీవితంతో ఆడుకుంటున్నావ్.

ఒకనాడు ప్రేమించాను అంటే తిరస్కరించావ్

ఈనాడు వద్దనుకుంటే నన్నే వరించావ్'....

'ఓప్రక్క ఆనందం, వేరొకవంక ఆవేశం చోటుచేసుకోగా అశాంతి అలజడులతో పచార్లు చేయసాగాను. తనను కాదని పెళ్ళికూతురిగా దర్శనమిచ్చిన తన స్వప్నసుందరిపై ఏదో తెలియని' కోపం, తనకు కారణం కావాలి, ఆమె వడగాలి అనుకుంటున్న నాకు సాహితి ఆమె స్నేహితురాళ్ళ మాటలు వినవచ్చాయి.

"ఏమేవ్ గడుగ్గాయి! పెళ్ళికి ముందే ఆటపట్టించిన ఈ ప్రియుణ్ణి ఇక భార్యగా ఎంత ఆడిస్తావో!"

"పొండి! నేనేం ఆడించను. ఆయన చెప్పినట్టల్లా నేనే ఆడుతాను. మా మామగారు, నాన్నగారు చిన్నప్పటి స్నేహితులు వారి చిన్ననాటి చిలిపిస్నేహానికి గుర్తుగా నాతో ఆడించారు. అయినా విరహం కూడ సుఖమే కదా" అంది సిగ్గుగా సాహితి.

"అమ్మో జాణవే" అంటు వారి నవ్వులు గదిలో ప్రతిధ్వనిస్తుంటే నాలోని కోపం, దూదిపింజలా ఎగిరిపోసాగింది. ఆ స్థానంలో ప్రేమ, మమకారం చోటుచేసుకోసాగాయి.

అప్పుడే గదిలోకి అడుగుపెట్టింది సాహితి. రాగానే కౌగిట్లో బంధించి ముద్దులతో ఉక్కిరిబిక్కిరి చేస్తానని తలచిన ఆమె దిగులుగా ఉన్న నన్ను చూసి అదిరిపోయింది.

"ఏమిటి అలా ఉన్నారు" కొంటెగా నవ్వుతూ అంది.

"ఏమిలేదు."

"నథింగ్. ఎందుకో శ్రీవారు దిగాలుగా ఉన్నారు."

"చెప్పనా."

"మీదే ఆలస్యం" చిలిపిగా చూస్తు అంది.

వెన్నెలతో పోటిపడేటట్లుగా మెరుస్తున్న తెల్లని చీరలో, చంద్రబింబంలాంటి ముఖంతో, తలనిండా మల్లెపూలతో ఉన్న ఆమెను చూసి ఆగలేకపోయాను.

"ఈ స్వప్నసుందరిపై బెంగతో" అంటూ రెండుచేతులతో ఆమె భుజాలను పట్టుకొని దగ్గరకు లాక్కొని ముద్దులతో ముంచెత్తాను.

"అబ్బా!" అని ఆమె ఏదో చెప్పబోతుంటే

"ష్! నిరీక్షణలో అలసిపోయిన నేను నీ గుండెలనడుమ నిద్రిస్తున్నాను... నన్ను తట్టి లేపకు... కలలను పండించుకుంటున్నాను.... పసిడిపంటలనందిస్తాను" అంటు కవిత్వం చెబుతున్న నా పెదాలకు తన పెదాల ద్వార అమృతం జీవనధారల అందించింది నా స్వప్నసుందరి. ●